క్లుప్తంగా

ఎంపీడీఓలుగా బాధ్యతలు స్వీకరణ



■ ఆత్మకూర్ ఎంపీడీఓగా ఎస్‌బీ సుజాత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సిద్దిపేటకు బదిలీపై వెళ్లారు. రేవల్లి ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న సుజాత బదిలీపై ఆత్మకూర్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేష్, కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

■ పాన్‌గల్‌కు కోటేశ్వర్‌రావు



పాన్‌గల్ ఎంపీడీఓగా కోటేశ్వర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ కావడంతో కొన్ని నెలలుగా ఎంపీడీఓ పోస్టు ఖాళీగా ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వనపర్తి జిల్లాకు వచ్చిన కోటేశ్వర్‌రావును మండలానికి కేటాయించారు. నూతన ఎంపీడీఓను కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, సీనియర్ అసిస్టెంట్ వరమ్మ, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

■ పెద్దమందడికి సద్గుణ



పెద్దమందడి ఎంపీడీఓగా పనిచేసిన ఎండీ అఫ్జల్ సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నారాయణపేట జిల్లా నుంచి సద్గుణ పెద్దమందడి ఎంపీడీఓగా వచ్చారు. గురువారం బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ సద్గుణను కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో పాటు పలువురు నాయకులు కలిసి పూలబొకేలు, మొక్కలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



■ వీపనగండ్లకు మండల అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీఓ శ్రీనివాసరావుకు ఎంపీడీఓగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని నూతనంగా బాధ్యతలు తీసుకోనున్న శ్రీనివాసరావు కోరారు.



■ గోపాల్‌పేట ఎంపీడీఓగా గురువారం ఎం.శంకర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని పదరలో ఎంపీడీఓగా ఉన్న ఆయన బదిలీపై గోపాల్‌పేటకు వచ్చారు. రేవల్లి మండల ఎంపీడీఓ సుజాత ఇటీవల ఆత్మకూర్‌కు బదిలీపై వెళ్లగా.. రేవల్లి ఇన్‌చార్జ్‌గా సైతం శంకర్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.



■ అమరచింత నూతన ఎంపీడీఓగా శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీపై అమరచింతకు వచ్చారు.

■ ఖిల్లాఘనపురం ఎంపీడీఓగా వెంకటాచారి



ఖిల్లాఘనపురం ఎంపీడీఓగా గురువారం వెంకటాచారి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన విజయ్‌కుమార్ బదిలీ వెళ్లడంతో సూర్యాపేటలో విధులు నిర్వహించిన వెంకటాచారి ఖిల్లాఘనపురం మండలానికి బదిలీపై వచ్చారు. గురువారం బాధ్యతలు చేపట్టిన ఆయనను ఎంపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయం అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు



■ పెబ్బేరు ఎంపీడీఓగా రవీందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రవీందర్ జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. పెబ్బేరు ఎంపీడీఓగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్, రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. శ్రీరంగాపురం ఎంపీడీఓగా పని చేసిన ప్రసన్నకుమారి నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. పెబ్బేరు ఎంపీడీఓ రవీందర్ శ్రీరంగాపురం మండల ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

గురుకుల విద్యార్థులు ప్రతిభ

బిజినేపల్లి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అనిల్, రామకృష్ణ జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమతి ఒక గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



వడ్డెవాటతండాలో..



తెల్లరాళ్లపల్లితండాలో..



చంద్రనాయక్‌తండాలో..

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

వనపర్తి టౌన్: సంచార జీవితం గడిపే బంజారాలకు అద్భుత జీవన మార్గాలను బోధించి, స్థిర నివాసం ఏర్పరుచుకునేలా చేసి, వారిలో చైతన్యాన్ని నింపిన సంత్ సేవాలాల్ సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ 285వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంజారాల జీవితాల్లో వెలుగులు నింపిన సంత్‌సేవాలాల్‌ను బంజారాలు భగత్ స్వరూపంగా భావిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, మండ్ల దేవన్న నాయుడు, బాలేమియా, జాత్రు నాయక్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు

కొత్తకోట రూరల్: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను మండలంలోని వడ్డెవాటతండాలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంజారా జాతి యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆధ్యాత్మిక గురువు అని, గిరిజనులు సన్మార్గంలో పనిచేసేందుకు దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాంలాల్‌నాయక్, గోపాల్ నాయక్, త్యాగరాజునాయక్, లింగనాయక్, ఈశ్వర్ నాయక్, శివనాయక్, శంకర్‌నాయక్, సిద్ధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లరాళ్లపల్లితండాలో..

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. తండాల అభివృద్ధి, గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బాబునాయక్, మాజీ సర్పంచ్ శాంతమ్మ, పంచాయితీ కార్యదర్శి నర్మద, రంజిత్‌కుమార్, అనంద్‌కుమార్, తండా వాసులు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురంలో ఊరేగింపు నిర్వహిస్తున్న గిరిజనులు

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని కేశంపేట కొత్త తండా, పాతతండాల్లో గురువారం బంజారాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను బంజారాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బంజారాల కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. బంజారాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ వారిపై పోరాడిన ధీశాలని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తిరుపతినాయక్, బాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, చంద్రనాయక్, నరసింహ నాయక్, భాస్కర్ నాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

అమరచింత: మండలంలోని చంద్రనాయక్‌తండా పంచాయతీ పరిధిలో గురువారం బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ శిల్ప సంత్‌సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం అమరచింత పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హనుమంతునాయక్, బాబునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



వనపర్తిలో..

ఖిల్లాఘనపురం: మండలంలోని పలు గ్రామాల్లో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని రోడ్డుమీదితండా, మామిడిమాడ తండాల్లో గిరిజన యువకులు మోటార్‌సైకిల్ ర్యాలీని మండల కేంద్రం వరకు చేశారు. మండల కేంద్రంలోని బస్టాండు వద్ద సేవాలాల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో రవినాయక్, శ్రీనునాయక్, మోహన్ తో పాటు ఆయా తండాల యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



రేవల్లి మండలంలో..



ఆత్మకూర్‌లో..

ఆత్మకూర్: పట్టణంలో గిరిజనులు సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని బాలకిష్టాపూర్, బాప్‌సింగ్‌తండా, బొగ్గులోనితండాలకు చెందిన గిరిజనులు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ చౌక్‌లో సంత్‌సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుకారాంనాయక్, అనిత, గాంగ్య, రమేష్, అనిత, సుభాష్, ధాక్య, అశోక్, రవి, శివ, కిషన్‌నాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

అయోధ్యకు తరలిన రామ భక్తులు

అమరచింత: అయోధ్యలోని శ్రీ బాలరాముడి దర్శనం కోసం గురువారం అమరచింత నుంచి భక్తులు అయోధ్యకు తరలివెళ్లారు. ఈమేరకు బీజేపీ పట్టణ శాఖ నుంచి అయోధ్య యాత్రకు వెళ్తున్న భక్తులను సన్మానించారు. ఏ ఆటంకం లేకుండా ప్రయాణం సాఫీగా సాగి, బాలరాముడి దర్శనం జరిగేలా శ్రీరాముడు కరుణించాలని రామాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేర్వరాజు, శ్యామ భాస్కర్, కాంతారెడ్డి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచ్‌లకు సన్మానం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గురువారం మండలంలోని మాజీ సర్పంచ్‌లు వినీలారాణి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగన్న, ఆంజనేయులు, సత్యం యాదవ్, మంజుల, నిర్మల, సునీతను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రాజు, పీఆర్ఏఈ రమేష్‌నాయుడు, కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భోజనం నాణ్యతగా అందించాలి

పాన్‌గల్: మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కేతేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, బుసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రతి నిత్యం హెచ్ఎంలు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ మెనూ ప్రకారం అమలు అయ్యేలా చూడాలన్నారు.



పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం



కనిమెట్టలో రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కొత్తకోట రూరల్: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ విద్య అన్నారు. కొండా లక్ష్మణ్ ఉద్యానవన కళాశాల విద్యార్థులు పెద్దమందడి మండలంలోని వెల్టూర్‌లో జాతీయ సేవా పథకం యూనిట్–2 (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా నాల్గో రోజు వీధుల్లో శుభ్రం చేశారు.

కనిమెట్ట గ్రామంలో....

మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కనిమెట్టలో నాల్గో రోజు 'ఇంటింటా పెరటి తోటలు–ఊరంతా పచ్చని చెట్టు' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు పెరటి తోటలు పెంపకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.సైదయ్య మాట్లాడుతూ ఔషద గుణాలు కలిగిన పండ్ల చెట్లు, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, ఉసిరి, అత్తి పండు, వాక్కాయ, బొప్పాయి తప్పనిసరిగా ప్రతి ఇంటి పెరట్లో పెంచాలన్నారు. సంతలో దొరకని పండ్ల మొక్కలు పెంచుకొని వాటి ఆహారంగా తీసుకోవాలని, కరొండ వంటి పండ్ల వల్ల ఇనుము, ఇతర విటమిన్లు అందుతాయన్నారు. అనంతరం గ్రామ రైతులకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.



తెల్లరాళ్లపల్లితండాలో..

ముగిసిన పారిశుద్ధ్య వారోత్సవాలు

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన పారిశుద్ధ్య వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు గ్రామ సభలను నిర్వహించి మద్యపానం, గుట్కా, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు రఘురాములు, అశోక్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, డా.శ్యామ్, వెంకటేష్, విద్యాసాగర్‌రెడ్డి, లక్ష్మీకుమార్, సాజిద్‌రహమాన్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

పెబ్బేరు రూరల్: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్‌గౌడ్‌ను నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సమాజానికి వెన్నెముక్క లాంటి యువత సమస్యలపై బీజేవైఎం ముందుండి ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ ఉండాలని, క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీ విస్తరణకు కృషి చేయాలని సూచించారు. బీజేవైఎం అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు అనుగుణంగా నెరవేర్చుతానని తెలిపారు. కార్యక్రమంలో అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖర్‌కు నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు నారాయణ

ఈకేవైసీ నమోదుపై రైతులకు అవగాహన

వీపనగండ్ల: ప్రధానమంత్రి సమ్మాన్ నిధి ద్వారా ఆర్థికసాయం పొందే రైతులు తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కార్డ్ నంబర్‌ను లింకు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి డాకేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ కేవైసీ నమోదుపై గురువారం తూంకుంటలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కేవైసీ నమోదు కోసం మీసేవా కేంద్రాలు, సీఎస్‌సీ సెంటర్లు, పీఎం కిసాన్‌పోర్టల్ ద్వారా ఈ కేవైసీని నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసుకోని రైతుల ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థికసాయం డబ్బులు తీసుకునే వసతి ఉండదని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు.



విద్యార్థులకు రక్త పరీక్షలు



పాన్‌గల్: మండలంలోని మాందాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే వారి ఆధ్వర్యంలో గురువారం రక్తపరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం శ్రీరామ్ తెలిపారు. పరీక్షల్లో హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ హరీష్, వైద్య సిబ్బంది ఉమ, స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆత్మకూర్‌కు మహర్దశ

ఆత్మకూర్: గత పాలకుల పోకడలతో ఆత్మకూర్‌కు అడుగడుగునా అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేతృత్వంలో మహర్దశ రానుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రహ్మతుల్లా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తులసీరాజ్‌యాదవ్, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి మెకానిక్ షబ్బీర్ అన్నారు. గురువారం సాయంత్రం గాంధీచౌక్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు బాణసంచా కాల్చి మిఠాయిలను పంచుకున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంస్థానంగా కొనసాగి పూర్వవైభోవం కోల్పోయిన ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తేనే పూర్తి న్యాయం జరుగుతుందని ప్రస్తావించారని ఆనందం వ్యక్తం చేశారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆత్మకూర్‌కు త్వరలోనే పూర్వ వైభవం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతపాలకులు ఆత్మకూర్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని వారు దుయ్యబట్టారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, అనిత, గణేష్, హుస్సేన్‌మియా, సాయిరాఘవ, అజ్మతుల్లా, షంషీర్, గడ్డం శ్రీను, నాగేష్, దస్తగిరి, చిరంజీవి, ఖాజపాష, మహేష్, దాము, వెంకటేష్, యాదగిరిశెట్టి, ప్రతాప్‌రెడ్డి, రఫీఖ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

పాన్‌గల్: ఏఐసీసీ జాతీయ ఓబీసీ కోఆర్డినేటర్‌గా పాన్‌గల్ మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన డా.కేతూరి వెంకటేష్‌ను గురువారం రెండోసారి తిరిగి నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. రెండేళ్ల పదవీకాలం నేటితో ముగియడంతో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎంతో నమ్మకంతో తిరిగి నియమించినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, జాతీయ ఓబీసీ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింఘ్‌యాదవ్, తెలంగాణ ఇన్‌చార్జీ దీపాదస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయన నియామకంపై గ్రామస్తులు, మండల, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



ఆత్మకూర్‌లో ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట రూరల్: కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రావుల జితేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కనిమెట్టలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచుపల్లియాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా నర్కుల యాదగిరి, ఉపాధ్యక్షులుగా గొల్ల అంజలన్న, వాకిటి నాగన్న, ఆకుల శ్రీను, సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మంద విశ్వేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరుకుల బాలయ్య, యూత్ అధ్యక్షుడిగా రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రామకృష్ణ, రవి ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రమణ, పెంటన్న, సాయిలుగౌడ్, మన్నెం, కృష్ణయ్య, వెంకటన్న తదితరులు ఉన్నారు.



కనిమెట్టలో..

రక్తదాన శిబిరం



పాన్‌గల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్ఐ వేణు, మాజీ జెడ్పీటీసీ రవి అన్నారు. జూపల్లి యువసేన, నేస్తం, యూనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అత్యవసర సమయంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో విష్ణు, చిన్నహన్మంతు, శ్రీకాంత్, ఫౌండేషన్ నిర్వాహకులు అశోక్, నరేష్, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్, బీరయ్య, జయరామ్, గోపాల్ పాల్గొన్నారు.

వీల్ చైర్స్ పంపిణీ

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో మండల విద్యాధికారి ఉషారాణి సీడబ్ల్యూఎస్ (ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు) వీల్ చైర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ రజిత, సీఆర్పీలు పార్వతమ్మ, వెంకటేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రం నియంతృత్వ పోకడలపై పోరాటం

ఆత్మకూర్: దేశవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. గురువారం మండలంలోని మోట్లంపల్లి, గుంటిపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలు, రైతులతో సమావేశమయ్యారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, కూలీలు, రైతుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల16న గళం విప్పి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయుడు, పోలన్న, రాములు, నర్సింహ, వెంకటన్న, గట్టన్న, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌లో కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఐటీయూసీ నాయకులు శ్రీహరి, రాబర్ట్, మోష అన్నారు. గురువారం పట్టణంలోని దుకాణాల్లో కరపత్రాలను పంచుతూ బంద్‌ను పాటించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సీఎస్‌శెట్టి, ఆంజనేయులు, చెన్నప్ప, లింగన్న పాల్గొన్నారు.

పాన్‌గల్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం నిర్వహించే దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, రైతు సంఘం నాయకులు వెంకటయ్య, జంబులయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు.

అమరచింత: గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఆయా కార్మిక కర్షక సంఘాల నాయకులు గురువారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్యాంసుందర్, రాజన్న, అబ్రహం, రవీందర్, మన్యం, శివ, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

వీపనగండ్ల: కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా శుక్రవారం జరగనున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, సంగినేనిపల్లి మాజీ సర్పంచ్ మౌలాలీ కోరారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో కృష్ణయ్య, మహబూబ్ పాష, మురళి, ఆశన్న, ఈశ్వర్ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని గురువారం సీఐటీయూ అనుబంధ సంస్థ తోపుడు బండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో కరపత్రాలను పంపిణీ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ నుంచి ఉదయం 10గంటలకు కార్మికులు ర్యాలీ మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో మదన్, కురుమయ్య, బాలస్వామి, ఆంజనేయులు, మన్యం, రత్నయ్య, రాబర్ట్, రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.